# సాంకేతిక విద్య విస్తరణ




**విలేకరుల సమావేశంలో ఐఐటీ డైరెక్టర్**

- ఐఐటీ డైరెక్టర్ ఆర్. వి రాజ్‌కుమార్
- నేడు 8వ స్నాతకోత్సవం
- కార్యక్రమంలో ర్యాకెట్ మేన్ డాక్టర్ కె.శివన్ ప్రసంగం

**భువనేశ్వర్:** ప్రపంచ వ్యాప్తంగా మేధావుల్లో సాంకేతిక విద్యను బలోపేతం చేసేందుకు భారత ప్రభుత్వం కృషి చేస్తోంది. ఆ కృషిలో భాగంగా స్థానిక భారతీయ సాంకేతిక సంస్థ (ఐఐటీ) పల్లె నుంచి ప్రపంచ స్థాయి వరకు మేధావుల్ని ఆవిష్కరించేందుకు నిర్విరామంగా కృషి చేస్తుందని స్థానిక ఐఐటీ డైరెక్టర్ ప్రొఫెసర్ ఆర్.వి.రాజకుమార్ తెలిపారు. స్థానిక ఐఐటీ 8వ స్నాతకోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చంద్రయాన్ ఆవిష్కరణను పురస్కరించుకుని ప్రపంచ వ్యాప్త వైజ్ఞానిక వర్గంలో ధ్రువతారగా నిలిచిన ఇస్రో అధ్యక్షుడు, ర్యాకెట్ మేన్ డాక్టర్ కె. శివన్ ఈ కార్యక్రమంలో స్నాతకోత్సవ ఉపన్యాసం ప్రదానం చేస్తారని తెలిపారు. ఆయన చేతుల మీదుగా పలు విభాగాల్లో మేటి ఫలితాల్ని సాధించిన పలువురు విద్యార్థులకు రాష్టపతి, డైరెక్టర్ పతకాల్ని ప్రదానం చేస్తారని వివరించారు. ఆయన చేతుల మీదుగా 36 మందికి పీహెచ్‌డీ ప్రదానం చేస్తారని చెప్పారు.

**అన్ని వర్గాలకు ఆదరణ**

సాంకేతిక విద్యా రంగంలో అన్ని వర్గాల విద్యార్థులకు అవకాశం

- మిగతా 2వ పేజీలో ▶

epaper.sakshi.com

సాక్షి SAKSHI TELUGU DAILY
Sat, 21 September 2019
https://epaper.sakshi.com/c/43836499